
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక



ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 356 | శనివారం 29 నవంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-


## బీసీల అభ్యున్నతికి
# రూ. 47 వేల కోట్లు

- బీసీల ఆత్మగౌరవం నిలబెట్టేలా కూటమి పాలన
- బీసీల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు నేతత్వంలోని కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోంది
- ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకునేలా నిర్ణయాలు తీసుకుంటున్నారు
- శాశ్వత రాష్ట్ర పండుగగా భక్త కనకదాస జయంతిని నిర్వహించేలా ఉత్తర్వులు జారీ
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత




**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

బీసీల ఆత్మగౌరవం నిలబెట్టేలా పాలన సాగిస్తున్నామన్ని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. దొమ్మర సామాజిక వర్గీయులను దొర వంశగా సంభోదించాలని పేర్కొంటూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు ఆ సామాజిక వర్గీయులు తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీసీల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు నేతత్వంలోని కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకునేలా నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. వాల్మీకి, వడ్డే ఓబన్న, సర్దార్ గౌతు లచ్చన్న జయంతులను రాష్ట్ర పండుగలుగా నిర్వహించామన్నారు. శాశ్వత రాష్ట్ర పండుగగా భక్త కనకదాస జయంతిని నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేశామన్నారు. - మిగతా3లో

## రైతన్నల్లారా.. సమస్యలన్నీ
# పరిష్కరిస్తాం

- అభివృద్ధి ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాకుండా అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని
- రాజధాని రైతులంతా ఇక ఒకే గొడుగు కిందకు రావాలని పిలుపు
- అమరావతి ప్రాంత అభివృద్ధి అసోసియేషన్ కింద అంతా ఒకే జేఏసీగా ఏర్పడితే వారితో సంప్రదిస్తూ అన్ని సమస్యలను పరిష్కరిస్తాం
- రాష్ట్ర పరిధిలో ఉన్న సమస్యలన్నీ దశలవారీగా పరిష్కరిస్తామని స్పష్టం



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

రాష్ట్రంలో మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని.. ఇందుకు అనుగుణంగా 3 ప్రాంతీయ జోన్ల ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. శనివారం నాడు మీడియాతో సీఎం ఇష్టాగోష్టి నిర్వహించారు. అభివృద్ధి ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాకుండా అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. రాజధాని రైతులంతా ఇక ఒకే గొడుగు కిందకు రావాలని పిలుపునిచ్చారు. అమరావతి ప్రాంత అభివృద్ధి అసోసియేషన్ కింద అంతా ఒకే జేఏసీగా ఏర్పడితే వారితో సంప్రదిస్తూ అన్ని సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. రాజధాని రైతులు కోరిన క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు గురించి కేంద్ర ఆర్థిక మంత్రికి వివరించామని.. కేంద్రంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారని తెలిపారు. - మిగతా3లో

## విజయానంద్ పదవీ కాలం మరో 3 నెలలు పొడిగింపు

– సీఎస్ విజయానంద్ కు కేంద్రం గ్రీన్ సిగ్నల్



**(అంకుశం ప్రతినిధి, అమరావతి, నవంబర్ 29):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పదవీ కాలాన్ని మరో మూడు పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆయన ఆ పదవిలో 2026 ఫిబ్రవరి 28 వరకూ కొనసాగేందుకు కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలిపింది. వాస్తవానికి ఈనెల 30న సిఎస్ విజయానంద్ పదవీ విరమణ చేయాల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఆయన పదవీ కాలాన్ని మరో మూడు మాసాలు అనగా డిశంబరు 1నుండి 2026 ఫిబ్రవరి 28వ తేదీ వరకు పొడిగిస్తూ కేంద్ర డిపార్టుమెంట్ ఆఫ్ పెర్సనల్ అండ్ ట్రైనింగ్ (డిఓపిటి) ఈమేరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం ఇచ్చారు.

## ఆర్డిటిని సందర్శించిన పద్మశ్రీ
# అవార్డు గ్రహీత రిక్కీ కేజ్



- లిమూడుసార్లు గ్రామీ అవార్డు గ్రహీత మరియు పద్మశ్రీ అవార్డు గ్రహీత రిక్కీ కేజ్ ఆర్డిటి స్పోర్ట్స్ సెంటర్ మరియు హై స్కూల్ ఫర్ ఇన్క్లూజివ్ ఎడ్యుకేషన్‌ను సందర్శించారు
- క్రికెట్ స్టేడియం ను పరిశీలించిన రిక్కీ కేజీ మంచో ఫెర్రర్ విశాలా ఫెర్రర్



**అనంతపురము, 29 నవంబర్ 2025**

ప్రఖ్యాత భారతీయ సంగీత స్వరకర్త, పర్యావరణవేత్త, మూడుసార్లు గ్రామీ అవార్డు గ్రహీత మరియు పద్మశ్రీ అవార్డు గ్రహీత (2025) రికీ కేజ్ ఈరోజు ఆర్డిటి హై స్కూల్ ఫర్ ఇన్క్లూజివ్ ఎడ్యుకేషన్ మరియు అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ లను సందర్శించారు. శ్రీ కేజ్‌ను ఆర్డిటి ప్రోగ్రామ్ డైరెక్టర్ మోంచో ఫెర్రర్‌బీ ఆర్డిటి మహిళా సాధికారత డైరెక్టర్ విషా ఫెర్రర్‌బీ - మిగతా2లో

### దక్షిణకోస్తా, రాయలసీమ జిల్లాల్లో
# రెండు రోజులు భారీ వర్షాలు

- అప్రమత్తమైన ప్రభుత్వం
- రానున్న రెండు రోజులు వాతావరణం..
- ఇది ప్రస్తుతానికి కారైకల్ కి 120 కి.మీ., పుదుచ్చేరికి 220 కి.మీ., చెన్నైకి 330 కి.మీ దూరంలో



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

నైరుతి బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న ఉత్తర శ్రీలంక మీదుగా కొనసాగుతున్న దిత్వా తుపాను గడిచిన 6 గంటల్లో గంటకు 10 కి.మీ వేగంతో ఉత్తరం వైపుకు కదులుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఇది ప్రస్తుతానికి కారైకల్ కి 120 కి.మీ., పుదుచ్చేరికి 220 కి.మీ., చెన్నైకి 330 కి.మీ దూరంలో కేంద్రీకతమై ఉందని తెలిపారు. తుపాను ఉత్తర–వాయువ్య దిశగా ప్రయాణిస్తూ రేపు తెల్లవారుజామునకు ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దానికి ఆనుకుని ఉన్న దక్షిణకోస్తాంధ్ర తీరాల సమీపంలోకి చేరుకునే అవకాశం - మిగతా3లో

## తిరుమలలో డిసెంబర్ 4న కార్తీక పర్వ దీపోత్సవం





# డిప్యూటీ సీఎంతో విశాఖ సీపీ భేటీ

**(అంకుశం ప్రతినిధి, విశాఖపట్నం, నవంబర్ 29):**

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో శనివారం విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ సమావేశం అయ్యారు. నావల్ డే సన్నాహక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విశాఖపట్నం వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను సీపీ శంఖబ్రత బాగ్చీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాంతి భద్రతల విషయమై వారిద్దరి మధ్య చర్చకు వచ్చినట్లు సమాచారం. అంతకుముందు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీకి చెందిన నాయకులను కలిశారు.

# సేంద్రీయ ఉత్పత్తులను రాష్ట్రమంతా పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలి

## -రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ళ

- ద్వాక్రా మహిళల సమన్వయం తో కూరగాయలు పండించే విధానం ఉత్తమంగా ఉంది
- రాష్ట్రమంతటా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 29:** విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకం లోనూ, అంగన్వాడీ విద్యార్థులకు ద్వాక్రా మహిళల సమన్వయం తో కూరగాయలు పండించే విధానం ఉత్తమంగా ఉందని, దీనిని రాష్ట్రమంతట అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని శ్రీకాకుళం కలెక్టర్ స్వప్నిల్ దిన్‌కర్ పుండ్కర్ ను రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఆదేశించారు. శ్రీకాకుళం కలెక్టరేట్ కార్యాలయం లో ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి అంచనాల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయం, ఉద్యానశాఖ, పశు సంవర్ధకశాఖ, మైక్రో ఇరిగేషన్, నీటిపారుదల, వైద్యారోగ్యం, విద్య, తాగునీరు, పంచాయితీరాజ్, జిల్లా పరిషత్, పబ్లిక్ హెల్త్, ఆర్అండ్‌బి, డిఆర్‌డిఎ, స్త్రీశిశు సంక్షేమ తదితర శాఖల ఉన్నతాధికారులతో వేగుళ్ళ చర్చించారు. తొలుత శ్రీకాకుళం కలెక్టర్ స్వప్నిల్ దిన్‌కర్ పుండ్కర్ ఎమ్మెల్యే వేగుళ్ళ కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చైర్మన్ వేగుళ్ళ మాట్లాడుతూ అభివృద్ధి పనుల అంచనాలను పక్కాగా రూపొందించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులను సక్రమంగా వినియోగించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిస్థితులు, అవసరాలకు అనుగుణంగా అంచనాలు రూపొందిస్తేనే సత్ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు. గ్రామీణ ఉపాధిహామీ నిధులతో పాఠశాలల ప్రహరీలు, లింకు రోడ్లు, సిమ్మెంటు రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని కోరారు. నిధులను పూర్తిగా వినియోగించుకోవాలని, మురిగిపోకుండా చూడాలని అధికారులకు సూచించారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం జిల్లా ఎంతో అభివృద్ధి చెందిందని, దీనిని మరింత ముందుకు తీసుకువెళ్లి, రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలబెట్టాలని ఆకాంక్షించారు. మహిళా పొదుపు సంఘాల అధ్వర్యంలో సేంద్రీయ వ్యవసాయం ద్వారా కూరగాయలు పండించి మధ్యాహ్న భోజన పథకానికి, అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేయడానికి డిఆర్‌డిఎ చేసిన ప్రణాళికను అభినందించారు. ఈ ప్రణాళికను రాష్ట్రమంతా అమలు చేయాలని సూచించారు. జిల్లాలో మహిళా అక్షరాస్యత తక్కువగా ఉందని, దీనిని పెంచేందుకు కృషి చేయాలని కోరారు. వరి ఉత్పాదకత పెంచాలని సబ్సిడీపై రెయిన్ గన్‌లను అందజేసేందుకు ప్రతిపాదన చేయాలని సూచించారు. సహజ ప్రసవాలను ప్రోత్సహించాలని, సిజేరియన్లను తగ్గించాలని చెప్పారు. అసంపూర్తిగా ఉన్న గ్రామ సచివాలయాలు, రైతు సేవా కేంద్రాలు, విలేజ్ హెల్త్ సెంటర్ భవనాలను పూర్తిచేయడంపై దృష్టి పెట్టాలన్నారు. చాలాచోట్ల అంగన్‌వాడీ కేంద్రాలు శిథిలావస్థలో, అద్దె భవనాల్లో ఉన్నాయని, సమీపంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాల్లోకి తరలించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం కమిటీ సభ్యులను ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.








# ప్రజారోగ్యానికి చంద్రబాబు అధిక ప్రాధాన్యత.

## - సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు.

**అంకుశం న్యూస్ రాయదుర్గం నవంబర్ 29:** పేదలకు కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించటానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. రాయదుర్గం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో శనివారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాయదుర్గం నియోజకవర్గం కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ఉన్నందున ఎక్కువ మంది బళ్లారి, బెంగళూరు నగరాల్లో ఆసుపత్రులకు వెళ్లి ఆపరేషన్లు చేయించుకొంటున్నారన్నారు. వైద్యం కోసం అధికంగా అప్పులు చేసి చాలా కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాయన్నారు. అలాంటి కుటుంబాలపై ఆర్థిక భారాన్ని తగ్గించడానికి ఆపదలో ఉన్న ఆయా కుటుంబాలను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరంగా మారిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గొప్ప హృదయంతో, మానవతా దృక్పథంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఉదారంగా ఆర్థిక సహకారం అందచేస్తున్నారని తెలియజేశారు. రాయదుర్గం నియోజకవర్గంలో ఈ యేడాదిన్నర కాలంలో రూ. 1.45కోట్లు సీఎం రిలీఫ్ ఫండ్ కింద అందచేయటం జరిగిందన్నారు. ఈ రోజు 33 మందికి రూ. 19.70 లక్షలు రూపాయలు చెక్కుల రూపంలో సాయం అందచేస్తున్నట్లు వివరించారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న చాలా కుటుంబాలను ఉడతాభక్తి సాయం ద్వారా ఆదుకోవటం తనకు చాలా సంతృప్తి నిస్తోందన్నారు. సాయం పొందిన కుటుంబ సభ్యులు చాలా సంతృప్తి వ్యక్తపరుస్తున్నారన్నారు. ఇప్పటి వరకు ఎన్నడూ అందనంత భారీ మొత్తంలో సామాన్యులకు చంద్రబాబు ప్రభుత్వంలో అందుతోందని హర్షం వ్యక్తపరుస్తున్నారన్నారు. మునుపెన్నడూ ఇలాంటి సాయం చూడలేదని వారంటుంటే చంద్రబాబు నాయకత్వంలో పని చేస్తున్నందుకు చాలా గర్వంగా ఉందని ఎమ్మెల్యే ఆనందం వ్యక్తపరిచారు.





# అనంతలో క్రికెట్ అభివృద్ధికి పూర్తి సహకారం











- ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మంచో ఫెర్రర్
- అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఎన్నిక.. ఏకగ్రీవం
- అధ్యక్షుడిగా సి.శ్రీనాథ్








**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధి అనంతపురం నవంబర్ 29:** అనంతపురం జిల్లాలో క్రికెట్ అభివృద్ధికి ఆర్డిటి అన్ని విధాల సహకారం అందిస్తుందని యువ క్రికెటర్లను ప్రోత్సహించాలన్న లక్ష్యంతోనే అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ స్టేడియంని నిర్మించడం జరిగిందని జిల్లాలో ప్రతిభ ఉన్న క్రికెటర్లను గుర్తించి ప్రోత్సహించి వారిని అంతర్జాతీయ క్రికెటర్లు తయారు చేయాలన్నదే ఆర్డిటి లక్ష్యం అని అందుకోసం జిల్లా క్రికెట్ అసోసియేషన్కు అన్ని విధాలుగా సహకారం అందిస్తామని ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మంచో ఫెర్రర్ అన్నారు అనంతపురం జిల్లాలో నూతనంగా ఏర్పడిన జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశంలో మంచో ఫెర్రర్ పాల్గొని మాట్లాడారు నూతన జిల్లా కార్యవర్గాన్ని అభినందించారు అంతకుముందు ఇటీవల పనిచేసిన జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులను మంచో ఫెర్రర్ సన్మానించి అభినందించారు జిల్లాలో క్రికెట్ అభివృద్ధికి సీనియర్ క్రికెటర్లు అసోసియేషన్ కలిసికట్టుగా పనిచేయాలని యువ క్రికెటర్లను ప్రోత్సహించాలని అందరూ కలిసి జిల్లా క్రికెట్ రూపురేఖలు మార్చాలని మంచో ఫెర్రర్ సూచించారు నూతన అధ్యక్షుడు సీనియర్ క్రికెటర్ శ్రీనాథ్ ను ఇతర కార్యవర్గ సభ్యులను మంచో ఫెర్రర్ సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు

అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ (ఏడిసీఏ) నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. సి.శ్రీనాథ్ అధ్యక్షుడిగా, ఎ. యుగేందర్ రెడ్డి కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడుగా నూర్ మహమ్మద్ ఖాన్, జాయింట్ సెక్రటరీగా ఎన్.సర్దార్ వలి, ట్రెజరర్గా మురళికృష్ణ తో పాటు కౌన్సిలర్ గా అన్సర్ ఖాన్ తో సహా మొత్తం 6 గురు సభ్యులతో కొత్త కమిటీ ఏర్పడింది. ఈ కమిటీ 2025-28 మూడేళ్ల కాలపరిమితి వరకు అనంతపురం జిల్లా క్రికెట్ అభివృద్ధి కోసం కృషి చేయనుంది. ఈ ఎన్నికలకు రిటైర్డ్ ఆర్డీవో బీ.ఆర్.ఈశ్వర్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. అనంతరం జిల్లా క్రికెట్ అసోసియేషన్ శాశ్వత సభ్యులు, ఆర్డీటీ ప్రోగ్రామ్ డైరెక్టర్ మ్యాంచో ఫెర్రర్ అధ్యక్షతన నూతన కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మ్యాంచో ఫెర్రర్ మాట్లాడుతూ అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ నూతన కమిటి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు జిల్లా క్రికెట్ అసోసియేషన్ జిల్లాలోని సీనియర్ క్రికెటర్లను కలుపుకొని జిల్లా క్రికెట్ అసోసియేషన్ ను అభివృద్ధికి మరింతగా బాటలు వేయాలని సూచించారు.. జిల్లా క్రికెట్ కోసం మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తాము అని తెలిపారు అనంతపురం జిల్లాలోని ఆటగాళ్లను రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దుతామని తెలియజేశారు ఏడిసీఏ అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీనాథ్ మాట్లాడుతూ.. వచ్చే మూడు సంవత్సరాల్లో అనంతపురం జిల్లా క్రికెట్ అభివృద్ధికి కృషి చేస్తామని స్పష్టం చేశారు ఎక్కువ మంది ఆటగాళ్లను తయారు చేయడమే కాకుండా అనంతపురం జిల్లా క్రికెట్ ప్రతిష్టను పెంచేలా కొత్త కమిటీ పనిచేస్తుందని ఆయన అన్నారు. భవిష్యత్ కార్యాచరణలో భాగంగా నూతన కమిటీ భవిష్యత్ ప్రణాళికలలో భాగంగా, ఆటగాళ్లకు అదనపు కోచ్‌లను నియమిస్తామని వెల్లడించారు.

# శీతాకాలసమావేశాల్లో పార్టీ తరపున అనుసరించాల్సిన వ్యూహంపై ఎంపీలకు పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం



**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 29:** డిసెంబర్ 1నుండి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరగనున్న నేపథ్యంలో సమావేశాల్లో పార్టీ తరపున అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ శుక్రవారం మంగళగిరిలో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కీలక సమావేశంలో పాల్గొన్న కాకినాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ (టీ టైం ఉదయ్). రాష్ట్ర అభివృద్ధికి నిధులు, కొత్త ప్రాజెక్టులు కోసం సమావేశాల్లో జనసేన పార్టీ తరపున బలంగా పోరాడాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దిశా నిర్దేశం చేశారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: బైరెడ్డి, దారపనేని



**కనిగిరి నవంబర్ 29 అంకుశం న్యూస్:** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలోని అనుమునిగిరి ప్రాంతంలో కాశీనాయన అన్నదాన సేవా సత్రంలో శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో పర్యావరణ పరిరక్షణ కోసం 200 మొక్కలు నాటే కార్యక్రమములో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాలుష్యం వల్ల ప్రమాదం పొంచి ఉందని ప్రతి ఒక్కరూ పర్యావరణానికి సహకరించి మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. కాలుష్య ప్రమాదం వల్ల ఎటువంటి విపత్తులు తలెత్తకుండా ప్రతి ఒక్కరూ ముందు జాగ్రత్తగా పచ్చదనాన్ని ప్రతి ఇంటి ముందు విరసిల్లే విధంగా చేయాలని బైరెడ్డి, దారపనేని పేర్కొన్నారు. స్వచ్ఛభారత్, స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకుని మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బైరెడ్డి, దారపనేని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు కోడిగుడ్లపాడు గ్రామ వాస్తవ్యులు సీనియర్ టిడిపి నాయకులు దారపనేని నరసింహనాయుడు పాల్గొన్నారు.

# స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడుని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 29:** అనపర్తి మండలం పెదపర్తి శ్రీపార్వతి రామలింగేశ్వర స్వామి దేవస్థానం లో 41 రోజులు పూజ కార్యక్రమాలు సందర్భంగా స్వామి వార్ల దర్శనానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడుని ఆ సందర్భంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఈసందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కరోనా సమయంలో RMP , PMP డాక్టర్ల సేవలు మరువలేనివి- ఎమ్మెల్యేబత్తుల

- ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా సహకరిస్తాం



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 29:** రాజానగరం GSL మెడికల్ కాలేజీ నందు GSL హాస్పిటల్స్ చైర్మన్ గన్ని భాస్కరరావు ఆధ్వర్యంలో జరిగిన ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ - గ్రామీణ వైద్యుల పాత్ర సమావేశంలో పాల్గొన్న రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ. ఈ సందర్భంగా శాసనసభ్యులు శ్రీ బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ ENT, RMP డాక్టర్లు అద్భుతమైన సేవలందిస్తున్నారు. కోవిడ్ సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించిన RMP, PMP డాక్టర్లు. వారి ప్రాణాలకు తెగించి ఇంటింటికీ వెళ్లి వైద్యం చేయడమే కాకుండా కోవిడ్ సమయంలో ప్రజలకు మేమున్నాము అని భరోసా కల్పించిన మొదటి వ్యక్తులు RMP, PMP డాక్టర్లు. మీకు గ్రామాల్లో ఎటువంటి సమస్యలు ఉన్నా నాకు చెప్తే ప్రభుత్వం తరపున త్వరితగతిన సమస్యలను పరిష్కరిస్తాము. రాష్ట్రంలోనే మెరుగైన సేవలు అందిస్తున్న RMP, PMP డాక్టర్లకు నా తరపున ఎటువంటి సహాయం కావాలన్నా చేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. ఈకార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 2027 గోదావరి పుష్కరాలు విధివిధానాలపై సమీక్ష సమావేశంలో పాల్గొన్న మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు

- మహాకుంభమేళా తలపించే విధంగా 2027 గోదావరి పుష్కరాలకు సన్నద్ధం అవుతున్న కూటమి ప్రభుత్వం







**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 29:** తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి , రాజమండ్రి మున్సిపల్ కమిషనర్ శ్రీ రాహుల్ మీనా రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు శ్రీ కందుల దుర్గేష్ ల ఆధ్వర్యంలో బొమ్మూరు కలెక్టర్ కార్యాలయం నందు ఎమ్మెల్యేలు, ప్రభుత్వ జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొని పలు సూచనలు , సలహాలు తెలిపిన వారిలో అనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులునల్లమిల్లి రామకృష్ణారెడ్డి , రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ,ఎమ్మెల్సీ సోము వీర్రాజు , రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణచౌదరి పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అనాధ ఆశ్రమం లో అన్నదానం !



**అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 29** :ధర్మవరం పట్టణం చెందిన జి. విమలా దేవి జ్ఞాపకార్థం ఆమె కుటుంబ సభ్యులు శనివారం ధర్మవరం మండలం గొట్లూరు అనాధ ఆశ్రమం లో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం లో జి. హనుమప్ప, జి. రమేష్ యాదవ్, జి. సంధ్య, జి. మల్లేష్ యాదవ్,సుబ్బలక్ష్మి, రామాంజనేయులు, పి. చరిత, పి. లత, పి హృషి కేష్ తదితరులు పాల్గొని విమలా దేవి కి ఘనంగా నివాళులు అర్పించారు.

# తెదేపా కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించిన పరిటాల శ్రీరామ్




**- సీసీ రోడ్లు, డ్రైనేజి కాలువలు, వీధిలైట్లు కావాలని అర్జీలు అందించిన ప్రజలు**

**- అధికంగా కరెంటు సమస్యలపై ఫిర్యాదు చేసిన ప్రజలు**

**అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 29:** ధర్మవరం పట్టణం ఎర్రగుంట సర్కిల్ లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం వద్దకు పెద్ద ఎత్తున వినతులు అందించడానికి ప్రజలు హాజరయ్యారు. ముఖ్యంగా ధర్మవరం పట్టణంలో గల 40 వార్డులలో సిసి రోడ్లు, సిసి డ్రైన్లు నిర్మించాలని వార్డు ప్రజలు పరిటాల శ్రీరామ్ గారికి వినతులు అందజేశారు. అదేవిధంగా పట్టణంలో చెత్త సేకరణ జరగడంలేదని చెత్త సేకరణ చేసే ఆటోలు, ట్రాక్టర్లు చెత్త కలెక్షన్ కు తిరగడం లేదని మురికి కాలువలను 15 రోజులకు ఒకసారి కూడా శుభ్రపరచడం లేదని పరిటాల శ్రీరామ్ దృష్టికి పట్టణ వార్డులలో గల ప్రజలు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా పట్టణంలో లో-వోల్టేజ్ సమస్య అధికంగా ఉందని విద్యుత్ హెచ్చుతగ్గులతో పలు వార్డులలో కరెంటు గృహోపకరణాలు కాలిపోతున్నాయని పరిటాల శ్రీరామ్ దృష్టికి ప్రజలు తీసుకొచ్చారు. పట్టణంలో గల వార్డులలో ఇనుప కరెంటు స్తంభాలు అధికంగా ఉన్నాయని వర్షం వచ్చినప్పుడు ఇనుప స్తంభాలకు కరెంటు షాక్ వస్తుందని తక్షణమే ఇనుప పోల్స్ స్థానంలో సిమెంట్ పోల్స్ వేయాలని ప్రజలు పరిటాల శ్రీరామ్ కు విన్నవించారు. ధర్మవరం పట్టణంలో గల పలు వార్డులలో నివాస గృహాలపై కరెంటు వైర్లు ఉన్నాయని వాటిని సరిచేయాలని వార్డు ప్రజలు కోరారు. ప్రజా దర్బార్ కు హాజరైన ఎలక్ట్రిసిటీ ఏ.డి, ఏ.ఇ లతో మాట్లాడిన పరిటాల శ్రీరామ్ కరెంటు సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరారు. అన్ని సమస్యలపై అర్జీలు తీసుకున్న పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ సమస్యలన్నింటినీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని, వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తామని అదేవిధంగా ఈ సమస్యల అన్నింటిని వార్డు నాయకులకు తెలియజేసి అధికారులను వెంబడి తీసుకుని వెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా ముందుకు వెళ్తామని పరిటాల శ్రీరామ్ ఫిర్యాదులు అందజేసిన ప్రజలందరికీ తెలియజేశారు. ప్రజా దర్బార్ కార్యక్రమానికి ఎలక్ట్రిసిటీ ఏడి మరియు ఏఈ లతోపాటు తెదేపా ముఖ్య నాయకులు హాజరయ్యారు.

# చంద్రబాబుతోనే రైతు సంక్షేమం సాధ్యం

**-పుట్టపర్తి శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి**




**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి నవంబర్29:** అర్హులైన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతు ఖాతాలో డబ్బులు జమచేస్తామని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మండలం వెంగళమ్మ చెరువులో శనివారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సేవలో మనకూటమి ప్రభుత్వం అనే కార్యక్రమానికి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే రైతు సంక్షేమం సాధ్యమన్నారు. గత వైసిపి పాలనలో రైతులకు ఎలాంటి వ్యవసాయ పరికరాలను మంజూరు చేయలేదని గుర్తు చేశారు. రైతాంగాన్ని కూడా గాలికి వదిలేసారని విమర్శించారు.కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పీఎం కిసాన్ పథకం కింద ప్రతి ఏటా రూ.20 వేలు అన్నదాత సుఖీభవ పథకం మంజూరులో భాగంగా ఇప్పటికే రెండు విడతలుగా రూ.14వేలు రైతు ఖాతాలో జమ చేశామని తెలిపారు. రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అన్నారు. వ్యవసాయాన్ని పండుగ చేయాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో రైతే రాజు చేయాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుపరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. రైతు సేవలో మన ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా రైతులు డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. అదేవిధంగా భూగర్భ జలాల పెంపుకు ఇంకుడు గుంతలు నిర్మాణం చేపట్టుకోవాలని కోరారు. కాలానికి తగ్గట్టుగా సీజన్ పంటలు సాగుచేసుకోవాలని రైతాంగానికి సూచించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ కూటమి ప్రజా ప్రతినిధులు ,ప్రభుత్వ అధికారులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# కాపునాడు స్వర్ణోత్సవ సభ జయప్రదం చేయండి

**- కాపు సామాజిక వర్గానికి ఆకుల శ్రీనివాస్ పిలుపు**

**అంకుశం ప్రతినిధి విజయవాడ, నవంబర్ 29:** కాపునాడు స్వర్ణోత్సవ సభకు కాపు సామాజిక వర్గీయులు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని కాపు సామాజిక వర్గీయులకు కాపునాడు నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం గాంధీ నగర్ లోని కాపునాడు జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నవంబరు 30వ తేదీ సాయంత్రం 5 గంటలకు విజయవాడ గాంధీనగర్ లోని జింఖానా క్లబ్ లో జరుగునున్న కాపునాడు స్వర్ణోత్సవ సభలో పలువురు కాపు సామాజిక వర్గ నాయకులు, వివిధ రంగాలకు చెందిన కాపు ప్రముఖులు పాల్గొంటారని చెప్పారు. పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ వంగవీటి మోహన రంగా,కాపునాడు ఉద్యమ నిర్మాత స్వర్గీయ మిరియాల వెంకట్రావు తదితర నాయకుల స్ఫూర్తితో మహాసభను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. కాపునాడు స్వర్ణోత్సవ సభలో కాపు సామాజిక వర్గ అభ్యున్నతి కోసం విజయవాడ కాపు డిక్లరేషన్ కూడా ప్రకటించడం జరుగుతుందన్నారు. కాపు కులస్తులకు కూడా బీసీల తరహాలో రిజర్వేషన్లు కల్పించడం, కాపులను అన్ని రంగాల్లో ప్రోత్సహించడం వంటి డిమాండ్ల సాధనకై కాపునాడు కృషి చేస్తుందని చెప్పారు.



ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్లు రత్నం రమేష్, విన్నకోట శ్రీనివాసరావు మాట్లాడుతూ కాపునాడు స్వర్ణోత్సవ సభలో కాపు నాయకులు యువత మహిళలు పెద్ద ఎత్తున పాల్గొవాలని పిలుపునిచ్చారు. రాజ్యాధికారాన్ని నిర్ణయించే శక్తి కాపు జాతికి ఉందని అన్నారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వం కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు ఇచ్చిందని, అయితే గత జగన్ ప్రభుత్వం కాపు కార్పొరేషన్కు నిధులేమీ ఇవ్వకుండా నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ప్రస్తుతం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,మంత్రి లోకేష్ ల ఆధ్వర్యంలో కాపులకు రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు అర్జా రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి ఆకుల తిరుమలరావు,విజయవాడ అర్బన్ కాపునాడు అధ్యక్షులు పరుచూరి కరుణాకర్, రాయలసేన పోరుమామిళ్ల ఈశ్వర్, కాపునాడు సీనియర్ నాయకులు వేల్పూరి శ్రీనివాసరావు, అల్లం పూర్ణచంద్రరావు, లొడ్డింగి నరసింహులు, బై పూడి నాగేశ్వరరావు, కేతినీడి భాస్కరరావు, మహిళా కాపునాడు అధ్యక్షురాలు నరహరిశెట్టి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.


## బిక్కవోలుమండలంలో రైతన్నా....

# మీ కోసం... కార్యక్రమంలో పాల్గొన్న యువనేత మనోజ్

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 29:** బిక్కవోలు మండలం ఇల్లపల్లి లో రైతన్నా.... మీ కోసం... కార్యక్రమంలో భాగంగా కూటమి నాయకులు,రెవెన్యూ, అగ్రికల్చర్ అధికారులతో రైతులకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను రైతులకు వివరించి రైతులు అందరూ రసాయన ఎరువులు మాని సేంద్రీయ ఎరువులు వాడి పంటలు పండించి ఆరోగ్యవంతమైన పంటలు అందరికీ అందించారు. ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు రైతుల%శీ%దరూ పాటు పడాలని,రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించే అన్ని సౌకర్యాలను వివరించి స్వయంగా రైతుల ఇంటికి వెళ్ళి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చేసే అన్ని పథకాలను వివరించి, కర పత్రాలను అందించిన యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి. ఈ కార్యక్రమం లో బిక్కవోలు మండలం కూటమి నాయకులు, ఇల్లపల్లి గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆల్ ఇండియా ఫుట్‌బాల్ టోర్నమెంట్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్




**అంకుశం న్యూస్ అనంతపురం, నవంబర్ 29 :** ఆల్ ఇండియా ఫుట్‌బాల్ టోర్నమెంట్ లో శనివారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొన్నారు. నగరంలోని ఆర్డీటీ స్టేడియంలో నిర్వహించిన డాక్టర్ తాలిమెరాన్ ఏఓ జూనియర్ బాలికల జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ 25-26లో భాగంగా శనివారం కేరళ - గోవా మధ్య జరిగిన ఫుట్‌బాల్ మ్యాచ్ లో పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకొని, వారితో జిల్లా కలెక్టర్ గ్రూప్ ఫోటో దిగారు. ఈ సందర్భంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఫుట్‌బాల్ టోర్నమెంట్ నిర్వహించడం సంతోషకరమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. - ఈ ఆల్ ఇండియా ఫుట్‌బాల్ టోర్నమెంట్ లో దేశంలోని 16 రాష్ట్రాలు పాల్గొంటున్నాయి. ఆంధ్రప్రదేశ్, మణిపూర్, తమిళనాడు, కర్ణాటక, జార?ండ్, బీహార్, కేరళ, ఒడిశా, గోవా, రాజస్థాన్, హర్యానా, ఢిల్లీ, మిజోరాం, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలు టోర్నమెంట్ లో పాల్గొంటున్నాయి. నవంబర్ 16 నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు, కోటగిరి శ్రీధర్, ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ డేనియల్ ప్రదీప్, ఆర్డీటీ స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి కృష్ణ, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న, అరటి రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం

**- ప్రభుత్వం నుంచి 2రోజుల్లో మంచి ప్రకటన ఉంటుంది**

**- ఆత్మకూరు మండలం పి.కొత్తపల్లి పర్యటనలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**- గ్రామంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం, రైతన్నా-మీకోసం కార్యక్రమం**

**- వాల్మీకి మహర్షి విగ్రహానికి లక్ష రూపాయలు విరాళం ఇచ్చిన ఎమ్మెల్యే సునీత**






**అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 29:** గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక గ్రామంలో కూడా కిలో మీటర్ రోడ్డు వేయలేని అసమర్థుడు ప్రకాష్ రెడ్డి అని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆత్మకూరు మండలం పి.కొత్తపల్లి గ్రామంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం, రైతన్నా-మీ కోసం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. మెయిన్ రోడ్డు నుంచి పి.కొత్తపల్లి గ్రామానికి కోటి రూపాయలతో నిర్మించిన బీటీ రోడ్డును, 25లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఆర్డిటి సంస్థ, గ్రామపంచాయతీకి సంబంధించిన రూ.5.40లక్షల నిధులతో నిర్మించిన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. అనంతరం రైతన్నా-మీకోసం కార్యక్రమంలో పాల్గొని కంది, చీనీ పంటలను పరిశీలించారు. అన్నదాత సుఖీభవ పథకంపై ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నారాయణస్వామి 8ఎకరాల్లో సాగు చేసిన కంది పంట, పరంధామ 5ఎకరాల్లో సాగు చేసిన చీనీ చెట్లను పరిశీలించారు. అయితే రెండు పంటల దిగుబడి ఆశాజనకంగా లేదని రైతులు వాపోయారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా దిగుబడిపై ప్రభావం చూపుతోందన్నారు. వ్యవసాయశాఖ అధికారులతో మాట్లాడి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆదేశించారు. ఆ తర్వాత నిర్వహించిన కార్యక్రమంలో కొత్తపల్లిలోని బీసీ కాలనీ వాసులు వాల్మీకి మహర్షి విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని చెప్పగానే.. ఎమ్మెల్యే సునీత వెంటనే స్పందించి లక్ష రూపాయలు విరాళం ప్రకటించి అందజేశారు. ఆత్మకూరు మండలంలోని ఇమామ్, మౌజన్ లకు గౌరవ వేతనం విడుదల చేసినందుకు ముస్లిం సోదరులు ఎమ్మెల్యే సునీతకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తుల తరఫున పరిటాల కుటుంబానికి, టీడీపీకి రుణపడి ఉంటామన్నారు. గ్రామంలో కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. గ్రామంలో రైతులకు 50 శాతం సబ్సిడీతో జిప్సం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గ్రామంలో రోడ్లు వేయాలని ఆ రోజు తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేయగా.. ఆ గ్రామాలన్నీ తెలుగుదేశం పార్టీకి కంచుకోటలుగా ఉన్న గ్రామాలని అలాంటి గ్రామాలకు మేమెందుకు మీకు నిధులిస్తామని చెప్పారన్నారు. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ హయాంలో మంత్రిగా ఉన్న సమయంలో జపనీస్ టెక్నాలజీతో అనంతపురం కళ్యాణదుర్గం ప్రధాన రహదారి నుంచి గ్రామం వరకు 1కిలోమీటర్ బిటి రోడ్డు, కల్వర్ట్స్ నిర్మాణానికి కోటి రూపాయలు నిధులు విడుదల చేసినట్టు చెప్పారు. కొన్ని రోజులకే అధికారం మారడంతో ఆ పనులు ఆగిపోయాయన్నారు. ప్రకాష్ రెడ్డి హాయంలో ఈ కిలోమీటర్ రోడ్డు పని కూడా పూర్తి చేయలేదన్నారు. తిరిగి నేను ఎమ్మెల్యే అయిన తర్వాత రోడ్డు పూర్తి చేసినట్టు చెప్పారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఈ ఒక్క గ్రామంలోనే 165 మంది రైతులకి 16లక్షల 50వేలు అందజేసినట్టు చెప్పారు. రైతులకు వ్యవసాయంలో ఎలాంటి సమస్యలు ఉన్నా.. వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సలహాలు, సూచనలు తీసుకోవాలన్నారు. అరటి పంటకు ప్రస్తుతం ధరలు లేవని రైతులు ఆందోళన చెందుతున్నారని.. దయచేసి పంటను అలాగే వదిలేయవద్దన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామని.. మొక్కజొన్న, అరటి రైతులకు రెండు మూడు రోజుల్లో ఒ?క మంచి ప్రకటన ఉంటుందన్నారు. ప్రస్తుతం అరటికి ధర లేదని అంతా టమోటా పంటనో మరొక పంటనో అంతా ఒకే పంట వేయవద్దన్నారు. వ్యవసాయశాఖ అధికారులు కూడా రైతులకు ఎప్పుడు ఏ పంట వేయాలి.. దిగుబడులు వచ్చే సమయానికి ధరలు ఎలా ఉంటాయన్నది అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీ లో రెండవ స్థానం ధర్మవరం విద్యార్థి పి. మహీధర్

**అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 29:** రాష్ట్ర స్థాయి కరాటే పోటీ లో ద్వితీయ స్థానం ధర్మవరం విజేత పి. మహీధర్ 9 వ తరగతి విద్యార్థి ఈనెల లో రాజమండ్రి లో జరిగిన 14 అండర్ బాలుర విభాగం లో ద్వితీయ స్థానం లో విజేత గా నిలిచాడు. ఈ విద్యార్థిని ధర్మవరం యశోద పాఠశాల నిర్వాహకులు డైరెక్టర్ ఎమ్. పృద్వీరాజ్, ప్రిన్సిపాల్ ఎమ్ అనూప్ తదితరులు అభినందించారు.

